## కుజదోష నివారణకు మంగళవారవ్రతం చేయండి.

ఆంజనేయుడి అనుగ్రహం పొందడానికి, శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆశీస్సులను అందుకోవడానికి, కుజగ్రహ సంబంధమైన దోషాలను తొలగించు కోవడానికి మంగళవారవ్రతం ఆచరించాలి

వ్రతవిధానం:
ఏ మాసంలోనైన శుక్లపక్షంలో వచ్చే మంగళవారం ఈ పూజను ప్రారంభించాలి కనీసం 21 వారాలపాటు చేయాలి. ఈ వ్రత ఆచరణ ద్వారా శత్రుజయం సిద్ధిస్తుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు తదితర రోగాలు, దీర్ఘవ్యాధులు, రుణబాధలు తొలగిపోతాయి. రాగి పాత్ర, ఎరుపు రంగు పూలు, ఎర్రటి వస్త్రాలు, కొబ్బరికాయలు ఈ పూజలో ఉపయోగించాలి. కుజగ్రహ దోష నిర్మూలనకోసం ఈ వ్రతాచరణ చేసేవారు కుజాష్టోత్తరం లేదా మూలమంత్రం పఠించాలి.